www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -251 సోమవారం 25 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -4 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# వేలంలో కాసుల పంట



**రికార్డు స్థాయిలో ధర పలికిన ఆటగాళ్లు**

**ఊహించని రీతిలో పలువురిపై భారీ మొత్తాలను వెచ్చించిన ఫ్రాంఛైజీలు**
**కెఎల్ రాహుల్, స్టార్క్‌కు ఈసారి నిరాశే**

హైదరాబాద్‌నవంబర్ 24 ప్రజావినికిడి: ఐపిఎల్2025 వేలంలో కాసుల వరద పారింది. స్టార్ బ్యాట్స్‌మన్లు రిషబ్ పంత్, శ్రేయాస్ అయ్యర్ రికార్డు స్థాయిలో ధర పలికారు. జెద్దా కేంద్రంగా సాగిన వేలం ప్రక్రి యలో రూ.27కోట్లకు రిషబ్‌ను లక్నో సూపర్ జెయింట్స్ దక్కించుకుంది. శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75కోట్లకు పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసుకుంది. వెంకటేష్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకుకోల్‌కతా సొంతం చేసుకుంది. ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్, స్పిన్నర్ యజువేంద్ర చాహల్ వేలంలో సత్తా చాటారు. రూ.18కోట్లకు అర్ష్‌దీప్‌ను పంజాబ్ దక్కించుకోగా..చాహల్‌ను కూడా అంతే ధరకు కొనుగోలు చేసు కుంది. ఈ సారి వేలంలో అత్యంత నిరాశ ఎదురైంది కెఎల్ రాహుల్‌కే. అంచనాలను తారుమారు చేస్తు రూ.14కోట్లకే ఢిల్లీ అతడ్ని సొంతం చేసుకుంది. ఈసారి రాహుల్‌కు రూ.25కోట్ల వరకు పలకవచ్చునని ఊహాగానాలు వెల్లువెత్తాయి. గత ఏడాది వేలంలో రూ.27కోట్లు పలికిన మిచెల్ స్టార్క్‌ను ఈ సారి ఢిల్లీ రూ.11.75కోట్లకే దక్కించుకో వడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన స్టార్ బౌలర్ సిరాజ్‌ను రూ.12.25 కోట్లకు గుజరాత్ సొంత చేసుకుంది. షమీని సన్‌రైజర్స్ రూ.10కోట్లకు దక్కించుకుంది.

మిగతా 2లో.



2లో.

# డోర్ లాక్, వలసలు వారి వివరాలను సేకరించండి

**డేటా ఎంట్రీ కీలకమైనది**
**కలెక్టర్లు, ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి విక్రమార్క**

# కేబినెట్ విస్తరణకు

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి


**ఏఐసీసీ అగ్ర నేతలతో సమావేశం**
**మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చించే అవకాశం**



హైదరాబాద్‌నవంబర్ 24 ప్రజావినికిడి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. సోమవారం సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు ఎంపీలు కూడా హస్తినకు వెళుతున్నట్టు తెలిసింది. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ జరుగుతందనే ఊహాగానాల మధ్య రేవంత్ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మంత్రివర్గ విస్తరణతో పాటు పెండింగ్‌లో ఉన్న కార్పొరేషన్ పదవుల భర్తీపై కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉంది. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో పాటు అగ్ర నేతలు సోనియా ఇతర ముఖ్య నేతలను కలిసి సీఎం ఆహ్వానించనున్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు సభకు హాజరుకావాలని రాహుల్ గాంధీని కోరనున్నట్టు తెలుస్తోంది. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా కూతురు వివాహానికి హాజరు కానున్నారు.

## జీవ వైవిధ్య నిర్వహణలో పిచ్చుకల కీలకపాత్ర

- 'మన్ కీ బాత్'లో పిచ్చుకల కనుమరుగుపై ప్రధాని మోదీ ఆవేదన
- 'మన్ కీ బాత్' 116వ ఎపిసోడ్ ప్రసారం
- పట్టణీకరణ కారణంగా పిచ్చుకలు కనుమరుగవుతున్నాయన్న ప్రధాని
- అందుకే వాటి జనాభాను తిరిగి పెంచాల్సిన అవసరం ఉందన్న మోదీ



నవంబర్ 24 ప్రజావినికిడి: 'మన్ కీ బాత్' 116వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా జీవ వైవిద్య నిర్వహణలో కీలకపాత్ర పోషించే పిచ్చుకల కనుమరుగుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణీకరణ కారణంగా పిచ్చుకలు తగ్గిపోయినట్లు పేర్కొన్నారు.
పట్టణీకరణ పెరిగిన కొద్ది పిచ్చుకలు కనుమరుగవుతూ వచ్చాయని, ఇప్పుడు పట్టణాల్లో ఎక్కడా పిచ్చుకలు కనిపించడం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి వాటి జనాభాను పెంచాల్సిన అవసరం చాలా ఉందని మోదీ గుర్తు చేశారు. చెన్నైలోని కుడుగల్ ట్రస్ట్ పిచ్చుకల జనాభా పెంపు కోసం చేస్తున్న కృషిని ప్రధాని ప్రశంసించారు. ఈ ట్రస్ట్ వారు పిచ్చుకల జనాభా పెంచే ప్రయత్నంలో పాఠశాల పిల్లలను కూడా భాగస్వాములను చేయడం ప్రశంసనీయం అన్నారు. రోజువారీ జీవితంలో పిచ్చుకల ప్రాముఖ్యాన్ని గురించి కుడుగల్ ట్రస్ట్ వారు పిల్లలకు వివరిస్తున్నారని గుర్తు చేశారు.ఇక ఈ తరం పిల్లల్లో చాలా మందికి పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసిన అనుభవం లేదన్నారు. కేవలం వీడియోల్లో, ఫొటోల్లో మాత్రమే వాటిని చూపించాల్సి వస్తోందని మోదీ తెలిపారు. అలాంటి పిల్లలు పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసే రోజు మళ్లీ రావాలని ఈ సందర్భంగా ప్రధాని ఆకాంక్షించారు.



# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదాం: ఎమ్మెల్సీ కవిత**

2లో.

## 29న జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్




2లో.

**కాంగ్రెస్ కబంధహస్తాల నుండి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాలని మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను కేటీఆర్ గుర్తు చేశారు.**

# ధర్మబద్ధమైన విజ్ఞానం కావాలి

- ధర్మంతోనే అస్తిత్వం
- ఏకత్వ భావన అవసరం
- ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్
- కొన్ని శక్తులు అభివృద్ధిని చూసి
- తట్టుకోలేకపోతున్నాయి: కిషన్‌రెడ్డి
- ముగిసిన లోక్‌మంథన్ భాగ్యనగర్



హైదరాబాద్‌నవంబర్ 24 ప్రజావినికిడి: సమాజానికి ధర్మబద్ధమైన విజ్ఞానం ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆరెస్సెస్ సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్ అన్నారు. భారతదేశంలో ధర్మం విజ్ఞానభరితమైందని, మరి విజ్ఞానం ధర్మసమ్మతమా, కాదా అని ఆలోచించాలని సూచించారు. ఆదివారం శిల్పకళా వేదికలో 'లోక్‌మంథన్ భాగ్యనగర్ 2024' ముగింపు కార్యక్రమంలో భాగవత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకం, సృష్టి, ధర్మం సనాతనమని, ఇవి కలిసే నడుస్తాయని, ప్రళయం వరకు ఉంటాయన్నారు. ఇవి కలిసి ఉంటేనే అస్తిత్వం కొనసాగుతుందన్నారు. ఏకత్వ భావన వుంటే అంతా మనదేనన్న భావన వస్తుందని చెప్పారు. మనం ధర్మం పేరుతో చాలా అధర్మాలు చేశామని, స్వార్థం పెరిగిపోయిందని, అందుకే దుర్బలులుగా మారిపోయామన్నారు. మనం సమాజాన్ని మనం సరిచేసే ప్రక్రియ కొనసాగకపోవడం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు.

మిగతా 2లో.

# ప్రజలకిచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం



2లో.

**తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చారిత్రాత్మకం**
**వరిపంట సాగులో తెలంగాణ టాప్**
**అర్హులందరికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ : పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

# 29న జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ : కేటీఆర్

హైదరాబాద్‌నవంబర్ 24 ప్రజావినికిడి:
కాంగ్రెస్ కబంధహస్తాల నుండి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాలని మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ చరిత్రలో ఉద్యమనేత, మాజీ సీఎం కేసీఆర్‌ది చెరగని ముద్ర అని అన్నారు. . 2009 నవంబర్ 29వ తేదీ.. కేసీఆర్ దీక్షతో తెలంగాణ ఉద్యమం మలపు తిరిగిందన్నారు. కేసీఆర్ దీక్ష తెలంగాణపై చెరగని ముద్ర వేసిందని గుర్తు చేశారు. నవంబర్ 29వ తేదీన 33 జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు.
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా..తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగరవేసిన నాయకులు కేసీఆర్ అని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి.. 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్ర పై కేసీఆర్ చెరిగిపోని సంతకం చేసిన మహానాయకుడు అని కొనియాడారు.
మహోజ్వల ఉద్యమానికి మలుపు తిప్పిన రోజు2009, నవంబర్ 29న కేసీఆర్ నిరాహార దీక్ష మహోజ్వల ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు అని కేటీఆర్ చెప్పారు. నవంబర్ 29, 2009 స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినమన్నారు.
మూడు కోట్ల తెంగాణ ప్రజలు ముక్త కంఠంతో మా తెలంగాణ మాకు కావాలని నినదించారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అని తెగువను ప్రదర్శించిన నాయకుడికి అండగా నిలబడ్డారు. అందర్నీ మెప్పించి ఒప్పించి, దేశ రాజకీయ వ్యవస్థను, రాష్ట్రంలో ఉండే రాజకీయ వ్యవస్థను కులమతాలకు అతీతంగా కలిపింది దీక్షా దివస్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ నెల 29న 33 జిల్లా పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున దీక్షా దివస్ నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వం.. ఉద్యమంలో కానీ, పరిపాలనలో కానీ చెరగని ముద్ర వేసిందన్నారు. రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా కదం తొక్కుతామన్నారు. 29న దీక్షా దివస్‌తో పార్టీ శ్రేణులు కదం తొక్కాలని విజ్ఞప్తి చేశారు. అన్ని జిల్లాలకు సీనియర్ నాయకులను ఇంచార్జిలుగా నియమించామని, ఈ నెల 26న ప్రతి జిల్లాలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబర్ 9న మేడ్చల్ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో దీక్షా దివస్ ముగిస్తామని తెలిపారు. తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతూ ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ పాల్గొంటారని కేటీఆర్ తెలిపారు.
ఈ నెల 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామని, ఇందులో భాగంగా నిమ్స్ హాస్పిటల్ లో అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర కూడా ఎంతో ఘనమైందని, నాడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలించడంతో అక్కడ కదన రంగంగా మారిపోయందని గుర్తు చేశారు. మలిదశ ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిన నిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు.
సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు చిద్రమైన పరిస్థితి ఏర్పడిందని, మళ్లీ ఇవాళ ఆ పరిస్థితితులు తిరిగి కనబడుతున్నాయని అన్నారు. అదే నిర్బంధం, అదే అణిచివేత, అవే దుర్భర పరిస్థితులు, ఆందోళనకరమైన పరిస్థితి కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు ఢిల్లీ పార్టీ మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తిరిగి తెలంగాణలో బతుకు అంధకారమైందని అన్నారు

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదాం: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్‌నవంబర్ 24 ప్రజావినికిడి:



అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న ప్రభుత్వం భారతదేశ చరిత్రలో ఎక్కడాలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో జగిత్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో ఆమె సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ప్రారంభించలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వారి అసమర్థతను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు.ప్రతిగ్రామంలో సోషల్ మీడియా, వాట్సా ప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి కేసీఆర్ హయంలో ఎలాఉంది? ప్రస్తుతం ఎలాఉందనే అంశాలను ప్రజలకు చెప్పాలన్నారు. కాగా, అంతకుముందు యునైటెడ్ ఫూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి, బీసీ కుల సంఘాల ప్రతినిధులతో కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీసీ కులగణన కమిషన్‌కు ఇచ్చే నివేదిక, ఇతర అంశాలపై ఆమె చర్చించారు.

# దివ్యాంగుల రిజర్వేషన్‌కు కేంద్రం మార్గదర్శకాలు

హైదరాబాద్‌నవంబర్ 24 ప్రజావినికిడి:
కనీసం 40 శాతం వైకల్యాలు ఉన్న వ్యక్తుల కోసం ఉద్యోగాల గుర్తింపునకు, రిజర్వేషన్ క్రమబద్ధీకరణకు కేంద్రం సమగ్ర మార్గదర్శక సూత్రాలు జారీ చేసింది. అటువంటి ఉద్యోగాలను క్రమానుగతంగా గుర్తించాలని, వాటిని మదింపు వేసేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించింది. ఒక ఉద్యోగం వారికి అనువైనదని భావించినట్లయితే, ఆ తదుపరి పదోన్నతులు కూడా దివ్యాంగులకు రిజర్వ్ చేయాలని కూడా మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. 2016 నాటి దివ్యాంగుల హక్కుల (ఆర్‌పిడబ్లుడి) చట్టానికి తగినట్లుగా మార్గదర్శకాలు ఉన్నాయి. 2016 నాటి దివ్యాంగుల హక్కుల చట్టం అమలులో వైరుధ్యాలను ఢిల్లీ హైకోర్టు ఎత్తిచూపి, ఉద్యోగాల గుర్తింపులో అనధికార చర్యలకు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవిఎస్) వంటి సంస్థలను విమర్శించిన తరువాత కేంద్రం ఆ మార్గదర్శకాలను జారీ చేసింది. పిడబ్లుబిడిల కోసం ఉద్యోగాలను స్వతంత్రంగా గుర్తించడం ద్వారా కెవిఎస్ తన అధికారాన్ని ఉల్లంఘించిందని హైకోర్టు ఈ నెలారంభంలో పేర్కొన్నది. వివిధ విభాగాల మధ్య చట్టం పట్ల అవగాహనలో వైరుధ్యాలు ఉన్నాయని హైకోర్టు తెలియజేసింది. ఏకీకృత మార్గదర్శక సూత్రాలు రూపొందించాలని దివ్యాంగుల సాధికారత విభాగాన్ని (డిఇపిడబ్లుడిని) కోర్టు ఆదేశించింది.

# సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను విచారించిన ఎన్ హెచ్‌ఆర్ సీ

హైదరాబాద్‌నవంబర్ 24 ప్రజావినికిడి:
ఇటీవల వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో భూసేకరణ సభ హింసాత్మకంగా మారడం తెలిసిందే. రైతులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ పై దాడి చేశారు. దాంతో రైతులపై పోలీసు కేసులు నమోదు కాగా, అరెస్టయిన రైతులు ప్రస్తుతం సంగారెడ్డి జైలులో ఉన్నారు.
కాగా, ఈ వివాదాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్‌ఆర్ సీ) సుమోటోగా తీసుకుంది. ఈ క్రమంలో, నేడు సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను కలిసిన ఎన్ హెచ్‌ఆర్ సీ ప్రతినిధులు విచారణ జరిపారు. ఈ విచారణ కొద్ది సేపటి కిందట ముగిసింది.
ఎన్ హెచ్‌ఆర్ సీ డిప్యూటీ రిజిస్ట్రార్ ముఖేశ్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులు, వికారాబాద్ జిల్లా అధికారులు ఈ విచారణలో పాలుపంచుకున్నారు. ఈ మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ దాదాపు 5 గంటల పాటు సాగింది. లగచర్ల కేసులో పూర్తి విచారణ చేపట్టాలని ఎన్ హెచ్‌ఆర్ సీ నిర్ణయించింది. ఈ విచారణ ఈ నెల 26 వరకు కొనసాగనుంది.

# ధర్మబద్ధమైన విజ్ఞానం కావాలి

(మొదటి పేజీ తరువాయి)
శాస్త్రవేత్తలు ఇప్పటి వరకు కణాలు, జడత్వమని మాట్లాడారని, ఇప్పుడు చైతన్యమని అంటున్నారని భాగవత్ పేర్కొన్నారు. కానీ చైతన్యం అన్న అనుభూతి భారతీయుల వద్ద ఎప్పటి నుంచో ఉందని చెప్పారు. దీన్ని మరిచిపోయామని, ఈ విస్మృతి నుంచి బయటపడాలని సూచించారు. అడవుల్లో ఉండే వనవాసీలు వాటికి ధర్మకర్తలని, వాటిని సంరక్షిస్తారని, ధర్మంగా వ్యవహరిస్తారని కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ మనదేశంలో వనవాసీల పట్ల పురాతనకాలం నుంచీ వివక్ష లేదన్నారు. తమిళనాడులో కొన్ని సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రాల్లో వనవాసీలు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారని చెప్పారు. వనవాసీ, గ్రామవాసీ, నగరవాసీ అని అంటున్నా, మన మనసుల్లో మాత్రం భారతీయులమే అన్న భావన ఎప్పటి నుంచో ఉందన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, లోక్‌మంథన్ ఆహ్వాన సంఘం చైర్మన్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని విశ్వగురుగా నిలిపేందుకు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశంలో ఆధ్యాత్మికత పెంపొందడంతో పాటు అభివృద్ధిని కొన్ని శక్తులు సహించలేకపోతున్నాయన్నారు. అరాచకం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ దేశంలో కుటుంబ వ్యవస్థ కుప్పకూలుతున్న తరుణంలో లోక్‌మంథన్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 'ధర్మంగా, తాత్వికంగా మనం గెలిచామ'ని మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై భాగవత్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. నిన్న, మొన్న ఎన్నికలు జరిగాయి కదా అని ఆయన చమత్కరిస్తూ ఓటమిని జీర్ణించుకోలేనివారు విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేవుడి గురించి తెలిసిన వారు, తెలియని వారు కొంతమంది ఏళ్ల తరబడి పోరాటాలు చేసి అలసిపోయారని వ్యాఖ్యానించారు. 'బయటి నుంచి ప్రశ్నించేవారికి సమాధానం ఇచ్చే ఆట మనకు వద్దు. అలాంటి వారికి మనమెందుకు జవాబివ్వాలి? వారి మైదానానికి వెళ్లి వారి నియమాలకు అనుగుణంగా మనమెందుకు కబడ్డీ ఆడాలి? మన మైదానంలోకి ప్రపంచాన్ని తీసుకురావాలి. ఇదీ మన లక్ష్యం' అని భాగవత్ అన్నారు. హైదరాబాద్ సిటీ: శిల్పారామంలో వైవిధ్యభరితమైన కళా ప్రదర్శనలతో నాలుగు రోజుల పాటు సాగిన లోక్‌మంథన్ ఆదివారం ముగిసింది. చివరిరోజు సంప్రదాయ వేదిక వద్ద తెలుగు రాష్ట్రాల కళారూపాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యాంపీథియేటర్‌లో వివిధ రాష్ట్రాల కళాకారులు తమ ప్రదర్శనలతో అలరించారు. ఛత్తీసగఢ్ కళాకారులు 75కు పైగా వాయిద్యాలతో దేశభక్తి గీతాలు, జానపద గేయాలను ఆలపించారు.

# ఐపిఎల్ వేలంలో కాసుల పంట

(మొదటి పేజీ తరువాయి)
ఐపిఎల్ వేలంలో భారత యువ ఆటగాడు రిషభ్ పంత్‌పై కాసుల వర్షం కురిసింది. అతను ఐపిఎల్ చరిత్రలోనే అత్యధిక ధర దక్కించుకున్న ఆటగాడిగా నిలిచాడు. లఖ్‌నవూ ఏకంగా రూ.27 కోట్లకు సొంతం చేసుకుంది. పంత్ కోసం లఖ్ నవూ, బెంగళూరు తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు లఖ్‌నవూ రికార్డు ధరకు అతడిని దక్కించుకుంది. టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా భారీ ధర పలికాడు. శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు సొంతం చేసుకుంది. ఇక వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్‌రైడర్స్ కైవసం చేసుకుంది. టీమిండియా పేసర్ అర్షదీప్ సింగ్‌కు పంజాబ్ భారీగా వెచ్చించింది. రూ.18 కోట్లకు అతన్ని దక్కించుకుంది. ఇక కనీస ధర రూ. 2 కోట్లు ఉన్న సౌతాఫ్రికా పేసర్ కగిసో రబాడను రూ.10.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకోగా, కనీస ధర రూ. 2 కోట్లు ఉన్న ఇంగ్లాండ్ బ్యాటర్ జోస్ బట్లర్‌ను రూ.15.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకుంది.



### భారీ ధర పలికిన క్రికెటర్లు వీరే..

లక్నో సూపర్ జెయింట్స్
రిషభ్ పంత్ : రూ. 27 కోట్లు
డేవిడ్ మిల్లర్: రూ.7.5 కోట్లు
మిచెల్ మార్ష్: రూ.3.40 కోట్లు
మార్క్రమ్: రూ.2 కోట్లు
నికోలస్ పూరన్: రూ.21 కోట్లు
పంజాబ్ కింగ్స్
శ్రేయస్: రూ.26.75 కోట్లు
అర్ష్‌దీప్ సింగ్: రూ.18 కోట్లు
చాహల్: రూ.18 కోట్లు
మార్కస్ స్టొయినిస్:- రూ.11 కోట్లు
మ్యాక్స్‌వెల్: రూ.4.20 కోట్లు
గుజరాత్ టైటాన్స్
జోస్ బట్లర్: రూ.15.75 కోట్లు
సిరాజ్: రూ.12.25 కోట్లు
కగిసో రబాడ: %-% రూ.10.75 కోట్లు
కగిసో రబాడ: రూ.10.75 కోట్లు
జోస్ బట్లర్: రూ.15.75 కోట్లు
ఢిల్లీ క్యాపిటల్స్
కేఎల్ రాహుల్: రూ.14 కోట్లు
మిచెల్ స్టార్క్: రూ.11.75 కోట్లు
జేక్ ఫ్రేజర్: రూ.9 కోట్లు
హ్యారీ బ్రూక్: రూ.6.25 కోట్లు
సన్‌రైజర్స్ హైదరాబాద్
మహ్మద్ షమి: రూ.10 కోట్లు
హర్షల్ పటేల్: రూ.8కోట్లు
హెన్రిచ్ క్లాసెన్: రూ.23 కోట్లు
చెన్నై సూపర్ కింగ్స్
ఆర్.అశ్విన్: రూ.9.75 కోట్లు
డేవాన్ కాన్వే: రూ.6.25 కోట్లు
రచిన్ రవీంద్రన్: రూ.4 కోట్లు
రాహుల్ త్రిపాఠి: రూ.3.40 కోట్లు
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
విరాట్ కోహ్లీ: రూ.21 కోట్లు
లివింగ్‌స్టోన్: రూ.8.75 కోట్లు
కోల్‌కతా నైట్‌రైడర్స్

# ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

హుజూర్‌నగర్ నవంబర్ 24 ప్రజావినికిడి:
తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చారిత్రాత్మకమని పౌరసరఫరాల, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ 7నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుందున రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రగతి నివేదికను వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన నిరంకుశ పాలనను ప్రజలు వ్యతిరేకించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడంతో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలైన.. మహిళలందరికీ ఉచితంగా బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య ఖర్చులకిచ్చే మొత్తాన్ని రూ. 10 లక్షలకు పెంచినట్టు చెప్పారు. అధికారం చేపట్టిన 10నెలల్లోనే 50వేల ఉద్యోగ నియామకాలు, గృహలక్ష్మి పథకం కింద రూ. 500లకు వంట గ్యాస్, 200యూనిట్ల



విద్యుత్‌ను అందిస్తున్నట్టు తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, ఇంకా కానీవారికి జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇండ్లు లేని నిరుపేదలందిరికీ రూ.ఎ5లక్షలు అందించి ఇంటి నిర్మాణం చేపట్టనున్నామని చెప్పారు. నీటి పారుదల శాఖ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతులు చేపట్టడంతో పాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు నీరందించే లక్ష్యంతో శాఖ పని చేస్తుందన్నారు. నూతన ప్రాజెక్టులు, లిఫ్టుల నిర్మాణంతో పాటు పాత వాటికి మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 158 మెట్రిక్ టన్నుల వరిపంట సాగై దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి సన్నరకం వరిపంటకు రూ.500 బోనస్ రైతులకు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ. 300కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించామని, హైదరాబాద్ టూ విజయవాడ వయా హుజూర్‌నగర్ %-% కోదాడ మీదుగా రైల్వేలైన్‌కు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో పసలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక అకాడమీ చైర్మెన్ డా. అలేఖ్య, కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, మందుల సామేలు, రాష్ట్ర టూరిజమ్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి, రాష్ట్ర మార్కెట్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్నయాదవ్, హుజూర్‌నగర్, కోదాడ, నేరేడుచర్ల మున్సిపల్ చైర్‌పర్సన్లు గెల్లి అర్చనరవి, ప్రమీల, బచ్చలకూరి ప్రకాష్, వైస్‌చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డోర్ లాక్, వలసలు వారి వివరాలను సేకరించండి

హైదరాబాద్‌నవంబర్ 24 ప్రజావినికిడి:
సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందనీ, డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆయన జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నతాధికారులు,కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. కాబట్టి వారికి ఫోన్‌కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను నమోదు చేయాలని సూచించారు. వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాఠశాల్లో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం ప్రత్యేక దృష్టికి సాధించిందని చెప్పారు. ఈ రకమైన సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం, జీహెచ్‌ఎంసీ కమిషనర్, అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 25 నవంబర్ 2024

# ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి .....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు....**

**- అర్బన్ పార్క్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలి...**

**-నగర పాలక సంస్థ ఆదాయం పెంచేందుకు ప్రయత్నించాలి...**

**-వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల....**



ఖమ్మం నవంబర్ 24 ప్రజావినికిడి:
ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ 15 డివిజన్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెలుగుమట్ల అర్బన్ పార్కు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెలుగుమట్ల అర్బన్ పార్కుకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం నాణ్యతతో ఉగాది నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో వెలుగుమట్ల అర్బన్ పార్కు కు వచ్చి కొంత సమయం ప్రశాంతంగా గడిపే విధంగా దీనిని అభివృద్ధి చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ స్థలం ఎక్కడి వరకు ఉందో సర్వే చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఖమ్మం నగర సమీప స్థలంలో మనకు అద్భుతమైన వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఉండటం మన అదృష్టమని, ఖాళీ స్థలంలో అర్బన్ పార్క్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించి వారి నుంచి ఫీజులు వసూలు చేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చాలని మంత్రి తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. హోర్డింగులు ద్వారా మరింత ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచి మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్నవంబర్ 24 ప్రజావినికిడి:
తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా పనిచేస్తున్నదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్లోని మన్సూరాబాద్లో జరిగిన పెరిక సామాజిక తరగతి కార్తీక వనభోజనాల కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వన భోజనాలు సామాజిక తరగతుల ఐక్యతకు తోడ్పడతాయన్నారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే చేపట్టిందనీ, దీంతో సామాజిక తరగతుల జనాభా తెలుస్తున్నదన్నారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వ పథకాలు, ఆయా వృత్తుల అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఇంత ప్రాముఖ్యత కలిగిన ఆ సర్వేలో కుల పెద్దలు పాల్గొనాలనీ, సర్వే చేసే వారికి సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడగానే పెరిక కార్పొరేషన్ను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. రూ. 50 కోట్ల నిధులు కేటాయించామన్నారు. యువత ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకునేందుకు దోహద పడుతుందని తెలిపారు.కుల గణన చేసుకోవటం మూలంగా ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరం అభివృద్ధి చేందేందుకు ఉపయోగపడుతున్నదని చెప్పారు. ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ పెరిక కుల కార్పోరేషన్ సాధన సమితి కోరిక మేరకు పెరిక కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి, రూ.50 కోట్లు కేటాయించిన ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ అంశం లో అత్యంత ముఖ్య పాత్ర పోషించిన ఆనాటి బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మెన్, ప్రస్తుత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితమేనన్నారు. ఆయనతో పాటు ఇందుకు కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేశ్గౌడ్కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కుల పెద్దలు పాల్గొన్నారు.

# శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు



హైదరాబాద్నవంబర్ 24 ప్రజావినికిడి:
తెలుగు రాష్ట్రాల్లోని శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు కావడంతో భారీగా భక్తులు తరలి వచ్చారు. పుణ్యస్నానాలు ఆచరించిన మహిళలు కార్తీక దీపాలు వదిలారు. ముక్కంటిని దర్శించుకుని భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. దీంతో శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో పవిత్ర కార్తీకమాసం ఆదివారం కావడంతో భక్తుల రద్దీ నెలకొంది. వేకువ జామున నుండే సుదూర ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, చత్తీస్ గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు కాళేశ్వరం చేరుకోని త్రివేణి సంగమ గోదావరి నదిలో కార్తీక పుణ్యస్నానాలు ఆచరించి, గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరిలో దీపాలు వదిలారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి మారేడు దళాలు సమర్పించి , అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. శ్రీ శుభానంద దేవి ఆలయంలో మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. ఉసిరి చెట్టు వద్ద లక్ష ముగ్గు, దీపాలు వెలిగించి, ప్రదక్షణలు చేశారు.రాజన్నసిరిసిల్ల జిల్లా కార్తీక మాసం ఆదివారం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. స్వామి అమ్మవారాల దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతుంది. ఆలయం ముందు భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. నేడు, రేపు గర్భాలయంలో భక్తులచే నిర్వహించే ఆర్జిత సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కార్తీ క మాసంలో వారాంతపు సెలవులు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో క్షేత్రానికి చేరుకుని తమ ఇష్టదైవాలను దర్శించుకున్నారు. శ్రీ సత్యనారా యణ స్వామివారి నిజాభిషేకం, అర్చన, నిత్య కల్యాణం, వ్రత పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్కింగ్ స్థలం వాహనాలతో నిండిపోవడంతో పాటు క్షేత్రం చుట్టూ ఉన్న రింగ్ రోడ్డుపై కూడా వాహనాలు నిలిచిపోయాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దీపారా ధన, సత్యదేవుని వ్రత పూజల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కొండపై గర్భగుడిలోని పంచనారసిం హుడితో పాటు శివాలయంలో పర్వతవర్ధినితో పాటు రామలింగేశ్వర స్వామిని కూడా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఈ నెల 25 వ తేదీన ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ఎదుట ధర్నాకార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి...

బోథ్/ నవంబర్ 24 ప్రజావినికిడి:
ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రజలందరికీ విద్య, వైద్యం, ఉపాధి ,ఇళ్లు, భూమి అనే 5 డిమాండ్ల సాధన కోసం ఈ ప్రభుత్వం పై పోరాటం ప్రకటించడం జరిగింది.ఇందులో భాగంగా ఈ నెల 25 వ తేదీన ఉదయం 10 గంటలకు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. న్యాయమైన ఈ ఐదు డిమాండ్ల సాధన కోసం జిల్లాలోని బీసీ,ఎస్సి, ఎస్టీ లు, మత మైనారిటీలు ,అగ్రకులాల ప్రజాస్వామ్య వాదులు,ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు హాజరై ధర్నాను విజయవంతం చెయ్యలనీకోరారు.

## వచ్చేనెల 21న ఓయూలో భారీ కృతజ్ఞత సభ

**: పోస్టర్ ఆవిష్కరణలో ఎంపీ చామల, చనగాని దయాకర్**



హైదరాబాద్నవంబర్ 24 ప్రజావినికిడి:
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా వచ్చే నెల 21న ఉస్మానియా యూనివర్సిటీలో కృతజ్ఞత బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్లోని చామల నివాసంలో ఓయూ నేతలతో కలిసి ఆయన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చామల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ జరిగిందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్కు నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతికత లేదని చెప్పారు. పదేండ్లు రాష్ట్రాన్ని పాలించినా కేసీఆర్ నిరుద్యోగులను పట్టించుకోలేదని విమర్శించారు. రేవంత్రెడ్డి ముఖ్యమంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 54000 ఉద్యోగాల భర్తీ చేసినట్టు తెలిపారు. తెలంగాణ యువత కోరుకున్న ప్రజా పాలన వచ్చిందన్నారు. నిరుద్యోగులకు కొత్తగా న్యూఇయర్లో మరిన్ని ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో నిరుద్యోగులకు వరంగా మారబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు నూక కిరణ్ యాదవ్, మీడియా కో ఆర్డినేటర్ వచన్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు చేడే మహేందర్, మల్లికార్జున కోట, దనుజరు, ఓయు ఎన్ఎస్యూఐ అధ్యక్షులు మెడ శ్రీను, వినరు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కన్నుమూత..



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 24 ప్రజావినికిడి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య(70) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. కాగా, అబ్బయ్య ఉమ్మడి ఏపీలో బూర్గంపాడు నుంచి 1983లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత 1994, 2009లో ఇల్లందు ఎమ్మెల్యేగా పనిచేశారు. సీపీఐ నుంచి ఒకసారి..TDP నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు అబ్బయ్య.

## మా ఇల్లు బఫర్ జోన్లో లేదు..

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**




హైదరాబాద్నవంబర్ 24 ప్రజావినికిడి:
తన ఇల్లు విషయంలో వస్తున్న వార్తలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. మధురానగర్లో తన ఇల్లు బఫర్ జోన్లో ఉందంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ.. "సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. 44 ఏండ్ల క్రితం మా నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నాం. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకప్పటి పెద్ద చెరువునే 25 ఏండ్ల క్రితం క ృష్ణకాంత్ పార్కుగా మార్చారు. క ష్ణకాంత్ పార్క్కు మా ఇంటికి మధ్య వేలాది ఇండ్లు ఉన్నాయి. చెరువు కట్టకు దిగువన 10 మీటర్లు దాటితే బఫర్ జోన్పరిధిలోకి రావు. మా ఇల్లు చెరువు కట్టకు దాదాపు కిలోమీటర్ దూరంలో ఉంది" అని తెలిపారు.




## శ్రీ కృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం కార్తీక మాసం వనభోజనం

**కార్యక్రమంలో పాల్గొన్న రావుల శేషగిరి..**

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125, డివిజన్ గాజులరామారం పరిధిలో కార్తీక మాసం కాపు వనభోజనం కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ క్రిష్ణ దేవరాయ కాపు సంక్షేమ సంఘం చైర్మన్ బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి.ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్ టీ.ఆంజనేలు, జనరల్ సెక్రటరీ కాసిమ్ రవికాంత్,రంగారావు, సోమరాజు,సలాది శ్రీనివాస్,బాల భాస్కర్, కోడే దుర్గ,రామకృష్ణ, వీరబాబు,సత్య,పులి, గోపాలకృష్ణ,యూత్ లీడర్స్ పాలవలస రవికుమార్,సాయన మహేష్ కాపు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తాను ...


### దుండిగల్ 60 గజాల వీర హనుమాన్ కాలనీ కి రోడ్డు నిర్మాణానికి హామీ

### కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజావినికిడి,(కుత్బుల్లాపుర్):

కుత్బుల్లాపుర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామం ఆనుకొని ఉన్న 60 గజాల వీర హనుమాన్ కాలనీ వాసులు గత కొని సంవత్సరాలుగా రోడ్డు వసతి లేక తీవ్ర ఇబ్బంది పడుతునం అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం హన్మంతన్న పై అధికారులుతో మాట్లాడి వీలైనంత తొందరగా రోడ్డు పనులు ప్రారంభించాలి కోరారు.రోడ్డు నిర్మాణానికిసంబంధిత అధికారులను కాలనీ ప్రాంతానికి వెళ్లి నివేదిక ఇవ్వాల్సిందని ఆదేశించారు.దాశబ్ద కాలంగా అపరిస్కృతంగా ఉన్న రోడ్డు సమస్యపరిష్కారం లభిస్తుండడం తో వెంచర్ యజమానులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జీవెందర్ రెడ్డి,మాజీ పి ఏసిఎస్ అధ్యక్షులు బెంబిడి మల్ల రెడ్డి, మాజీ కౌన్సిలర్ సురేష్ బాబు కాలనీ వాసులు కట్టా మహాలక్ష్మి,సాయిరాం, టి.రమేష్,బట్టు విక్రమ్,సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తడక రాహుల్ వర్షన్ వర్ధంతి



**ప్రజావినికిడి,(బేగం బజార్):**

తడక రాహుల్ వర్షన్ వర్ధంతిని నేడు (25వ తేదీన) బేగం బజార్ లోని దేశ్నాం గో స్వామి మండల్ లో వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు వారి తల్లి దండ్రులు తడక రాజేందర్, వసుధ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బంధు మిత్రులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## కేంద్ర కార్యాలయంలో తన సూచన పాటిస్తున్నందుకు ఎంతో సంతోషం..

### కేశ బోయిన శ్రీధర్



ప్రజావినికిడి,(అంబర్ పేట్):

ఢిల్లీలోని ప్రధాన మంత్రి కేంద్ర కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ కేశబోయిన శ్రీధర్ సూచనలను స్వీకరించినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,నరేంద్ర మోడీ చేస్తున్న పరిపాలనకు దేశ ప్రజలే కాకుండా ప్రపంచంలోనే అన్ని దేశాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఈ మేరకు తను ఇచ్చిన సూచనలను కేంద్ర రాష్ట్ర కార్యాలయంలో స్వీకరించడంతో ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసిందని అన్నారు. మహారాష్ట్రలో బిజెపి విజయకేతనం ఎగురవేయడంతో దేశ ప్రజలందరూ ఎంతో ఉత్సాహంగా ఉన్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో భారతదేశాన్ని విశ్వ గురువుగా చేయడమే మోడీ లక్ష్యమని గుర్తు చేశారు.

# రూ. 4 వేల పెన్షన్‌కు ముహూర్తం ఖరారు..

## తెలంగాణ ప్రభుత్వం కసరత్తు..!




ప్రజావినికిడి,(హైదరాబాద్):

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణాల్లో ఆరు గ్యారంటీలు ప్రధాన కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉచిత బస్సు మొదలు రైతు భరోసా,ఆసరా పింఛన్ల పెంపు వరకు ఇలా ప్రజలను ఆకట్టుకునే పథకాలతో కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్లింది.

మరీ ముఖ్యంగా ఆసర పింఛన్ల పెంపునకు సంబంధించి ప్రజలు బాగా అట్రాక్ట్ అయ్యారని చెప్పొచ్చు.ఇప్పటికే ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు,సిలిండర్‌పై సబ్సిడీ వంటి గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసింది.అయితే తాజాగా మరో రెండు పథకాలను అమలు చేసేందుకు రేవంత్ సర్కార్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆసరా పింఛన్ పెంపుతో పాటు రైతు భరోసాపై త్వరలోనే ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోన్న నేపథ్యంలో ఇంకా పింఛన్ల పెంపు లేకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి ఉన్నట్లు పార్టీలో చర్చ సాగుతోంది.తాజాగా నిర్వహించిన కులగణన సర్వేలో కూడా ఇదే విషయం స్పష్టమైనట్లు తెలుస్తోంది. ఎన్యూమరేటర్లను ప్రజలు పింఛన్ విషయమై ప్రస్తావిస్తున్నట్లు ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ అందింది. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ అంశం కాంగ్రెస్‌కు ఇబ్బందిగా మారే అవకాశాలు ఉన్నట్లు భావిస్తోందని సమాచారం.ఇందులో భాగంగానే రూ.2 వేలు ఉన్న పెన్షన్‌ను రూ. 4వేలకు, దివ్యాంగులకు రూ.4 వేలుగా ఉన్న పెన్షన్‌ను రూ. 6 వేలకే పెంచేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది.అందుకే ఎన్నికల్లోపే పింఛన్ పెంపుతో పాటు,రైతు భరోసా పథకాలను అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.వృద్ధాప్య పింఛన్‌తో పాటు బీడీ కార్మికులకు పింఛన్ పెంచడం,రైతు భరోసా అందించడంతో అటు మహిళలు,ఇటు రైతుల నుంచి తమకు పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని కాంగ్రెస్ పెద్దలు లెక్కలు వేసుకుంటున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి.ఇదిలా ఉంటే.. రైతు భరోసాకు సంబంధించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్ని ఎకరాల వరకు భరోసా ఇవ్వాలనే దానిపై ప్రభుత్వం సభలో అభిప్రాయాన్ని సేకరించాలని భావిస్తోంది.ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం అన్ని జిల్లాల్లో పర్యటించి,రైతులు, రైతు సంఘాలు,ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన విషయం తెలిసిందే.ఈ వివరాలతో పాటు అసెంబ్లీలో రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ పథకానికి సంబంధించి విధివిధానాలను ప్రకటించాలని చూస్తోంది.

## భారత ఖగోళ,శాస్త్ర, సాంకేతిక రంగాలలో

# భట్రాజులది ప్రత్యేక స్థానం

### :ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): 125,గాజులరామారం నల్లగుట్ట లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన భట్రాజ్ సంఘం కార్తీక వనభోజన మహోత్సవానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని రోజుల్లోనే ఖగోళ శాస్త్రంతోపాటు వేదాలను రచించడంలో భట్రాజులది ప్రత్యేక స్థానం అన్నారు. అనంతరం టెక్ మహీంద్రా వైస్ ప్రెసిడెంట్ ఉడిముడి రాఘవ రాజు తల్లిదండ్రుల వివిఎల్ ఎన్ రాజు శారదాల జ్ఞాపకార్థం అలాగే పోరంకి నాంచా రాజు వారి శ్రీమతి వనజా కుమారి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్యాం ప్రసాద్ ప్రతి సంవత్సరం నిరుపేద భట్రాజ్ విద్యార్థులకు అందించే స్కాలర్షిప్స్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్య ఉపాధి కమిటీ చైర్మన్ కేసి పెద్ది నరసింహారాజు, అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్ట్ దామోదర్ రాజు,రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కూరపాటి నరసింహారాజు,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం సావిత్రి,రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతిని పరిరక్షించాల్సింది బ్రాహ్మణులే..

## బ్రాహ్మణ సమాఖ్య పాలమూరు జిల్లా అధ్యక్షుడు జోషి గోపాల శర్మ..

**వైభవంగా బ్రాహ్మణ కార్తీక వనభోజన ఉత్సవం..**
**భారీ ఎత్తున హాజరైన బ్రాహ్మణులు..**
**సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు..**
**కార్తీక సమారాధన ఉత్సవంలో పాల్గొన్న బ్రాహ్మణ మహిళలు..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):

నాటి నుంచి నేటిదాకా మన సంస్కృతిని పరిరక్షిస్తున్నది బ్రాహ్మణులేనని.. భవిష్యత్తులో కూడా ఈ పరిరక్షణ బాధ్యత బ్రాహ్మణులదేనని ఉమ్మడి పాలమూరు జిల్లా బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు జోషి గోపాల శర్మ అన్నారు. షార్ట్ షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డు లో గల మాజీ ఈనాడు పాత్రికేయులు సంతోష్ కుమార్ తోటలో జరిగిన బ్రాహ్మణ సమాఖ్య వనభోజన మహోత్సవంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగామాట్లాడుతూ,బ్రాహ్మణులు చదువుతోపాటు వేదాలు నేర్చుకోవాలని, అందుకు తగిన శిక్షణ సంస్థలు కూడా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కంచి కామకోటి పీఠాధిపతులు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. నిరంతరం దైవస్మరణ ద్వారా సమాజాన్ని కాపాడే బ్రాహ్మణ జాతి అంతరించిపోకూడదు అంటే మన వృత్తి ధర్మాన్ని మరవకూడదని ఆయన సూచించారు. బ్రాహ్మణ సమాఖ్య పలు కార్యక్రమాల ద్వారా చురుకుగా ముందుకు సాగుతుందని ముఖ్యంగా నిరుపేదల విద్యార్థుల కోసం వారి చదువుల కోసం సరస్వతి విద్యానిధిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బ్రాహ్మణులలో వేరే వర్గాలు లేవని, ఒకే వర్గంగా బ్రాహ్మణులు అందరూ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో త్వరలో ప్రతిభా పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని ఆయన వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంగు రాఘవరావు మాట్లాడుతూ, బ్రాహ్మణులు కలిసికట్టుగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు.



### అలరించిన కార్యక్రమాలు..

బ్రాహ్మణ వనమహోత్సవ ఉత్సవాలు అలరించాయి. ఉదయం కార్తీక సమారాధన పూజలతో కార్యక్రమం ప్రారంభమైంది. మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సేవా సమాఖ్య అధ్యక్షుడు రామ సత్యనారాయణ శర్మ కార్యక్రమానికి హాజరైన అతిథులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సమాఖ్య మాజీ అధ్యక్షుడు సంబరాజు రవి శర్మ ,మాధురి దంపతుల కుమార్తె రాగిణి శర్మ చేసిన నృత్యం అలరించింది. ప్రముఖుల ప్రసంగాలు అనంతరం వనభోజన కార్యక్రమం జరిగింది. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.ఠాగూర్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.కే రాజేంద్రప్రసాద్, రమాదేవి దంపతులు భోజన ఏర్పాట్లు చేశారు.గౌరవ అధ్యక్షుడు వి. రామారావు, అధ్యక్షులు రామ సత్యనారాయణ శర్మ, ప్రధాన కార్యదర్శి రవి శర్మ,జిల్లా నాయకులు బోరుభట్ల వీర స్వరూప్ సిద్ధాంతి,వంగీపురం ప్రవీణ్,కోశాధికారి మహేష్ శర్మ, ఉపాధ్యక్షుడు భాను శర్మ, కృష్ణ శర్మ, రఘునాధ శర్మ, ఫణీంద్ర శర్మ,మహిళా అధ్యక్షురాలు శ్రీమతమ్మ,గిరిజ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో భవన నిర్మాణ కార్మికుల మహాసభ

### జై స్వరాజ్ పార్టీ నాయకుడు గోల్కొండ రత్నం వెల్లడి..




ప్రజావినికిడి,(హైదరాబాద్):త్వరలో జై స్వరాజ్ పార్టీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల మహాసభను నిర్వహించాలని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించినట్లు ఆ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా మారిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ లో ని మెట్టు గూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో జరిగిన ట్రేడ్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశంలో రత్నం మాట్లాడుతూ,వలస కార్మికుల వల్ల స్థానిక అసంఘటిత కార్మికుల ఉపాధి అవకాశాలు తగ్గాయని అన్నారు. మరోవైపు కనీస వేతనం భవన నిర్మాణ కార్మికులకు అందడం లేదని ఆయన పేర్కొన్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే భవన నిర్మాణ కార్మికులకు సొంతింటి కళ నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ త్వరలో హైదరాబాద్ లో మహాసభ నిర్వహించనున్నామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్,జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జై స్వరాజ్ పార్టీ ఇంఛార్జి మార్ల ఆంజనేయులు,జై స్వరాజ్ పార్టీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కృష్ణ నాయక్,ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ నాయకులు జయరాజ్,ముక్క కనక స్వామి,గూడెపు రాజు, వోడికల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రెండు రోజులే గడువు..



మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మహాయుతి కూటమి అధికారానికి అవసరమైన మెజార్టీ సాధించింది. సీఎం కుర్చీ ఎవరనేదానిపై కూటమి పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన అంటూ మరో వార్త హల్‌చల్ చేస్తోంది. స్పష్టమైన మెజార్టీ మహాయుతి కూటమికి వచ్చిన తర్వాత కూడా రాష్ట్రపతి పాలన విధించడం ఏమిటనే చర్చ జరుగుతోంది. వాస్తవానికి మహారాష్ట్ర శాసనసభ పదవీకాలం నవంబర్ 26తో ముగుస్తుంది. శాసనసభ పదవీ కాలం ముగిసేలోపు కొత్త ప్రభుత్వం కొలువుదీరాల్సి ఉంటుంది. అంటే నవంబర్ 26లోపు మహాయుతి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఏర్పాటులో ఏదైనా ఆలస్యం జరిగి నవంబర్ 26లోపు సీఎం ప్రమాణ స్వీకారం జరగకపోతే అక్కడ రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుంది. కొత్త ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడితే అప్పటివరకు ప్రెసిడెంట్ రూల్ కొనసాగుతుంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే మాత్రం మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలనకు అవకాశాలు లేవనే చెప్పుకోవాలి. నవంబర్ 25 లేదా 26వ తేదీన మహాయుతి కూటమి నుంచి ఒకరు సీఎంగా ప్రమాణం చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మరోసారి సీఎంగా ప్రమాణం చేసే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. భవిష్యత్తు రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ అధిష్టానం షిండే సీఎం అభ్యర్థిత్వానికి ఓకే చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీఎం ఎవరనేదానిపై బీజేపీ, షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ మధ్య చర్చలు జరుగుతున్నాయి.

గతంలో వలె ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు సోమ, మంగళవారాల్లో ప్రమాణం చేయనున్నారు. అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా ఉండేందుకు అంగీకరించినప్పటికీ కీలక శాఖలు తనకు ఇవ్వాలని అడిగినట్లు తెలుస్తోంది. సీఎం పదవి శివసేనకు ఇస్తే హోంశాఖను బీజేపీ తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోసారి ఆర్థిక శాఖ మంత్రిగా పవార్ ఉండే అవకాశాలు లేకపోలేదు. హోంశాఖను అజిత్ పవార్ అడుగుతున్నప్పటికీ బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాల్సి ఉంది.

**సీఎం ఎవరు..**

మహారాష్ట్ర సీఎం ఎవరనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఓవైపు ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రి పదవిని కోరుకుంటుండగా.. అజిత్ పవార్ సైతం ఆసక్తి చూపిస్తున్నారు. బీజేపీ శ్రేణులు మాత్రం ఫడ్నవీస్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఫడ్నవీస్ సీఎం అంటూ పోస్టర్లు వెలిశాయి. బీజేపీ అధిష్టానం మాత్రం ఎవరిని సీఎం చేయాలనే అంశం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈరోజు సాయంత్రానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరనేదానిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# సోషల్ మీడియాతో న్యాయమూర్తులను ప్రభావితం చేస్తున్నారు..!

న్యాయమూర్తులు జాగ్రత్తగా ఉండాలని మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. కేసుల తీర్పులను ప్రభావితం చేసేందుకు కొందరు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారన్నారు. దానిపై అప్రమత్తంగా ఉండాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత రోజుల్లో యూట్యూబ్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ కారణంగా 20 సెకన్ల ఆధారంగా అభిప్రాయాన్ని ఏర్పరచాలని కోరుకుంటున్నారని.. ఇది ప్రమాదకరమన్నారు. కోర్టుల నిర్ణయాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించేందుకు ప్రతి పౌరుడికి హక్కు ఉందని.. అయితే, కోర్టు నిర్ణయాలను దాటి న్యాయమూర్తులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకున్న సమయంలో 'ఇది నిజంగా భావ ప్రకటన స్వేచ్ఛా? అనే ప్రాథమిక ప్రశ్నను లేవనెత్తుతుందన్నారు. కోర్టుల్లో నిర్ణయం తీసుకునే ప్రక్రియ చాలా తీవ్రమైందని.. దీన్ని అర్థం చేసుకునే ఓపిక, సహనం ఎవరికీ లేదన్నారు.



ఇది చాలా చిన్న విషయం అయినా.. భారత న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న చాలా తీవ్రమైన సమస్య అని జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. సోషల్ మీడియా ట్రోల్స్ న్యాయమూర్తులపై ప్రభావం చూపుతుందా? అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. న్యాయస్థానాల్లో తీసుకుంటున్న నిర్ణయాలను మార్చేందుకు ప్రత్యేక వర్గాలు ప్రయత్నిస్తున్నాయని.. ఈ క్రమంలో న్యాయమూర్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టాల చెల్లుబాటును నిర్ణయించే అధికారం రాజ్యాంగ న్యాయస్థానాలకు అప్పగించినట్లు గుర్తు చేశారు. అధికార విభజన చట్టాన్ని రూపొందించే పనిని శాసనసభ చేస్తుందని, చట్టాన్ని అమలు చేయడం కార్యనిర్వాహక వర్గం ద్వారా జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థ చట్టాన్ని అర్థం చేసుకుని వివాదాలను పరిష్కరిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం జోక్యం చేసుకోవాల్సిన బాధ్యత న్యాయస్థానాలకు ఉందన్నారు. విధాన రూపకల్పన అనేది శాసనసభ పని, కానీ దాని చెల్లుబాటును నిర్ణయించడం న్యాయస్థానాల పని, బాధ్యత అన్నారు. అదే సమయంలో కొలీజియం వ్యవస్థను సమర్థించారు. దీనిపై అపోహలు ఉన్నాయని.. వాటిని తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయమూర్తుల నియామకంలో కొలీజియం ప్రత్యేక పాత్ర పోషిస్తుందదన్నారు. న్యాయమూర్తుల రాజకీయరంగ ప్రవేశంపై ప్రశ్నించగా.. రాజ్యాంగం, చట్టంలో ఎలాంటి నిషేధం లేదన్నారు. పదవీ విరమణ తర్వాత సమాజం జడ్జిగానే చూస్తుందని.. ఇతర పౌరులకు అనుకూలమైన విషయాలు పదవీ విరమణ చేసిన తర్వాత కూడా న్యాయమూర్తులకు సరిగా ఉండవన్నారు. పదవీ విరమణ తీసుకునే నిర్ణయాలు న్యాయమూర్తిగా ఆయన పనిని అంచనా వేసే వారిపై ప్రభావం చూపుతాయో లేదో అనేది ప్రధానంగా ప్రతి న్యాయమూర్తి నిర్ణయించుకోవాలన్నారు.

# అత్యధిక, అత్యల్ప మెజార్టీలు ఇవే.. మహా ఓటరు తీర్పులో ఎన్నో ట్విస్టులు..



మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మహాయుతి, మహా వికాస్ అఘాడి మధ్య జరిగిన పోరులో బీజేపీ, షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కలిసిన మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. మహాయుతి సృష్టించిన సునామీకి కాంగ్రెస్, ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(యూబీటీ)లు కలిసిన మహా వికాస్ అఘాడి పత్తా లేకుండా పోయింది. మహారాష్ట్ర ఓటరు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో మహాయుతి కూటమి అభ్యర్థులు గెలిచిన స్థానాల్లో ఎక్కువ నియోజకవర్గాల్లో భారీ మెజార్టీ సాధించారు. మహా వికాస్ అఘాడి గెలిచిన స్థానాల్లో శివసేన(యూబీటీ) అభ్యర్థుల్లో ఒకరే 50వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు. మిగతా అభ్యర్థులు 50 వేల లోపు మెజార్టీ సాధించారు. మహాయుతి కూటమిలో మాత్రం దాదాపు 15 మంది లక్షలకు పైగా మెజార్టీ సాధించారు. బీజేపీ అభ్యర్థులు ఎనిమిది చోట్ల, షిండే నేతృత్వంలోని శివసేన మూడు చోట్ల, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ నాలుగు చోట్ల లక్షకు పైగా మెజార్టీ సాధించింది. మొత్తం మహాయుతి కూటమి 235 స్థానాల్లో మహా వికాస్ అఘాడి 49, ఎంఐఎం ఒకటి, పీడబ్ల్యూపీఐ ఒక స్థానంలో గెలుపొందగా ఇతరులు రెండు స్థానాల్లో గెలిచారు. అత్యధిక మెజార్టీ సాధించిన వారిలో ఎక్కువమంది బీజేపీ, షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి చెందిన అభ్యర్థులే ఉన్నారు.

**అత్యధికం.. అత్యల్ప స్థానాలు ఇవే..**

మహారాష్ట్రలోని సిర్పూర్ శాసనసభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కాశీరామ్ వెచన్ పవార్ తన సమీప ప్రత్యర్థి స్వతంత అభ్యర్థి డాక్టర్ జితేంద్ర యువరాజ్ ఠాకూర్‌పై లక్షా 45వేల 944 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మహారాష్ట్ర మొత్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా కాశీరామ్ వెచన్ పవార్ రికార్డు సృష్టించారు. ఇక ఎంఐఎం అభర్థి ముఫ్తీ మహ్మద్ ఇస్మాయిల్ అబ్దుల్ మాలేగావ్ సెంట్రల్ నుంచి కేవలం 162 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గత ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి 38,519 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందిన ఎంఐఎం అభ్యర్థి ముఫ్ మహ్మద్ ఇస్మాయిల్ ఈ ఎన్నికల్లో కేవలం 162 ఓట్ల తేడాతో గెలిచారు. మహారాష్ట్రలో అతి తక్కువ మెజార్టీతో గెలిచిన అభ్యర్థిగా ఇస్మాయిల్ నిలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్‌కు చెందిన నానాబహు ఫల్గుణరావ్ పటేల్ సకోలి నియోజకవర్గం నుంచి 208 ఓట్ల తేడాతో గెలిచారు.

**మహా ఓటరు తీర్పులో ట్విస్ట్‌లు..**

మహారాష్ట్ర ఓటర్లు ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఈ ఎన్నికల్లో స్పష్టమైన తీర్పునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి ఎక్కువ స్థానాలు సాధించడంతో మహారాష్ట్రలో ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని, పార్టీని చీల్చారనే ఉద్దేశంతో షిండే, అజిత్ పవార్‌పై ప్రజలు కోపంగా ఉన్నారంటూ మహా వికాస్ అఘాడి చేసిన ప్రచారం అసత్యమని ఫలితాల ద్వారా తెలుస్తోంది. మహాయుతి కూటమి అధికారంలో ఉండాలని ప్రజలు స్పష్టమైన తీర్పునివ్వగా.. ఈ ఎన్నికల్లో మాత్రం హిందూ ఓట్లు పోలరైజ్ అయ్యాయనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం సీట్లలో 80 శాతానికి పైగా సీట్లను మహాయుతి కూటమి గెలుచుకోవడంతో ఓట్ల పోలరైజేషన్ జరిగిందనే చర్చ జరుగుతోంది.

## తప్పుగా చూపించిన జీపీఎస్.. నిర్మాణంలో ఉన్న వంతెన పైనుంచి పడిన కారు, ముగ్గురు మృతి





**లక్నో:** జీపీఎస్ నావిగేషన్ మ్యాప్ తప్పుగా చూపించడంతో నిర్మాణంలో ఉన్న వంతెన పైనుంచి కారు కింద పడింది. అందులో ప్రయాణించిన ముగ్గురు వ్యక్తులు ఈ ప్రమాదంలో మరణించారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కొందరు వ్యక్తులు బరేలీ నుంచి బదౌన్ జిల్లాలోని దేటాగంజ్‌కు కారులో వెళ్తున్నారు. ఆదివారం ఉదయం పది గంటల సమయంలో ఖల్పూర్-దతాగంజ్ రహదారిపై ఆ కారు వేగంగా ప్రయాణించింది. కాగా, నావిగేషన్ పొరపాటు వల్ల నిర్మాణంలో ఉన్న వంతెనపైకి ఆ కారు దూసుకెళ్లింది. దీంతో వంతెన పైనుంచి కింద ఉన్న రామగంగా నదిలో అది పడింది. ఆ కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను కారు నుంచి బయటకు తీశారు. పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు, కొన్ని నెలల కిందట భారీ వరదల కారణంగా నిర్మాణంలో ఉన్న వంతెన ముందు భాగం నదిలో కూలిపోయిందని పోలీసులు తెలిపారు. దీని గురించి జీపీఎస్‌లో మార్పు చేయకపోవడంతో నావిగేషన్ మ్యాప్‌లో తప్పుగా చూపించిందని చెప్పారు. అలాగే ఆ వంతెన ప్రవేశం వద్ద ఎలాంటి సూచనలు, హెచ్చరికలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఆ కారు తప్పుదారి పట్టిందని, వంతెన పైనుంచి కింద ఉన్న నదిలో పడిందని వెల్లడించారు.

## మసీదు సర్వే నేపథ్యంలో హింస.. ముగ్గురు మృతి, 30 మందికిపైగా గాయాలు



**లక్నో:** మసీదు సర్వేను స్థానికులు అడ్డుకున్నారు. పోలీసులతో ఘర్షణ సందర్భంగా రాళ్లు రువ్వారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. దీంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఈ హింసలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మొఘల్ కాలం నాటి జామా మసీదుపై ఒక వ్యక్తి స్థానిక కోర్టును ఆశ్రయించాడు. హిందూ ఆలయాన్ని కూల్చి అక్కడ మసీదు నిర్మించినట్లు ఆరోపించాడు. దీంతో సర్వే చేయాలని కోర్టు ఆదేశించింది. మంగళవారం తొలిసారి సర్వే జరుపడడంతో ఉద్రికత్తలకు దారితీసింది. కాగా, ఆదివారం ఉదయం 7 గంటలకు అడ్వకేట్ కమిషనర్ నేతృత్వంలోని సర్వే బృందం ఆ మసీదు వద్దకు చేరుకున్నది. పోలీసులు కూడా భారీగా మోహరించారు. అయితే సుమారు వెయ్యి మందికిపైగా స్థానికులు సర్వే బృందాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో ఘర్షణ జరిగింది. స్థానికులు రాళ్లు రువ్వడంతోపాటు పలు వాహనాలను తగులబెట్టారు. మరోవైపు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించారు. టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించడంతోపాటు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ హింసలో నయీమ్, బిలాల్, నౌమాన్ అనే ముగ్గురు వ్యక్తులు మరణించారు. సుమారు 20 మందికిపైగా పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనడంతో భారీగా పోలీసులను మోహరించారు.

## అదానీ లంచాల వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చించాలి



పార్లమెంట్ శీతాకాల సమావేశం సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది. అయితే, అదానీ గ్రూప్‌పై లంచం ఆరోపణలపై చర్చించాలని అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ డిమాడ్ చేసింది. శీతాకాల సమావేశాల్లో విపక్షాలు ఈ అంశంపై చర్చకు పట్టుపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో సమావేశాలు స్తంభించే అవకాశం ఉండగా.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీకి కొత్త ఊరటనిచ్చాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, శివసేన, బీజేడీ తదితర పార్టీల నేతలు సమావేశానికి హాజరయ్యారు. శీతాకాల సమావేశాలు సోమవారం నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లు, మణిపూర్ హింసాకాండపై చర్చకు డిమాండ్ చేసే అవకాశం ఉన్నది. ఇప్పటికే పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికా ఆరోపణలపై ప్రతిపక్షాలు కేంద్రంపై విరుచుకుపడుతున్నాయి. గౌతమ్ అదానీ కేసుపై పార్లమెంట్ సంయుక్త కమిటీతో విచారణ జరిపించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సమావేశానంతరం కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ మాట్లాడుతూ అదానీ లంచాల కుంభకోణంపై సమావేశంలో చర్చకు అనుమతించాలని తమ పార్టీ ప్రభుత్వాన్ని కోరిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చించేందుకు ఏర్పాటైన జేపీసీ శీతాకాల సమావేశాల మొదటి వారం చివరిలో తన నివేదికను సమర్పించే అవకాశం ఉన్నది. జేపీసీలో చేరిన విపక్ష ఎంపీలు నివేదిక సమర్పించేందుకు మరింత సమయం కావాలని డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 26న సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమంపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం పంజాబ్ కోర్టుల సవరణ బిల్లు, మర్చంట్ షిప్పింగ్ బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లు, ఇండియన్ పోర్ట్స్ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నది. సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజుజు మాట్లాడుతూ సమావేశానికి 30 రాజకీయ పార్టీలకు చెందిన 42 మంది నేతలు హాజరయ్యారన్నారు. కొన్ని అంశాలపై నేతలు చర్చించాలన్నారు. కానీ, లోక్‌సభ, రాజ్యసభలో మంచి చర్చ జరగాలని కోరుకుంటున్నామన్నారు. ఏ అంశంపైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.




# శివరాజ్ కుమార్ 'భైరతి రణగల్' ట్రైలర్ రిలీజ్

కన్నడ చక్రవర్తి స్టార్ హీరో శివరాజ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం భైరతి రణగల్. ఈ సినిమాకు నర్తన్ దర్శకత్వం వహిస్తుండగా.. సప్త సాగరాలు దాటి హీరోయిన్ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా కన్నడలో నవంబర్ 15న ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన టాక్‌తో తాజాగా తెలుగులో డబ్ చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే శివరాజ్ కుమార్ మరోసారి తన మాస్ యాక్షన్‌తో అలరించబోతున్నట్లు తెలుస్తుంది. 2017లో సూపర్ హిట్ చిత్రంగా నిలిచిన మఫ్తీకి ప్రీక్వెల్‌గా ఈ చిత్రం వస్తుండగా.. గీతా పిక్చర్స్ బ్యానర్ పై గీతా శివరాజ్ కుమార్ ఈ సినిమాను నిర్మించింది. తెలుగుతో పాటు తమిళంలో ఈ చిత్రాన్ని నవంబర్ 29న విడుదల చేయనున్నారు మేకర్స్.

# టాలీవుడ్ రేసులో భాగ్య శ్రీ బోర్సే దూకుడు.!



గత ఐదేళ్లలో టాలీవుడ్‌కు దూసుకొచ్చిన హీరోయిన్లు ఎవరు అంటే ముందుగా గుర్తుకొచ్చే పేర్లు కృతి శెట్టి, శ్రీలీల. వీళ్ళతో పాటు చాలా మంది ముద్దుగుమ్మలు పరిచయమైనా.. వీళ్ళ స్థాయిలో ప్రభావం చూపించలేదు.తాజాగా మరో బ్యూటీ ఇదే దూకుడు చూపిస్తున్నారు. తొలి సినిమా ఫ్లాప్ అయినా.. మూడు సినిమాలు సైన్ చేసి సంచలనం రేపుతున్న ఆ భామ ఎవరో తెలుసా..? కరోనా టైమ్‌లో కరోనా కంటే వేగంగా తెలుగు ప్రేక్షకులకు చేరువైన బ్యూటీ కృతి శెట్టి.ఉప్పెన అనే ఒక్క సినిమాతో కుర్రాళ్ల గుండెలకు బాగానే గాయం చేసారు ఈ భామ. అదే ఊపులో రెండేళ్ల పాటు వరస సినిమాలతో రచ్చ రచ్చ చేసారు కృతి శెట్టి.ఈమె తర్వాత శ్రీలీల ఇదే స్థాయిలో దూకుడు చూపించారు. ఇప్పుడు ఈ ఇద్దరూ సైలెంట్ అయిపోయారు. కృతి శెట్టికి తెలుగు కంటే తమిళం, మలయాళం నుంచి ఆఫర్స్ ఎక్కువగా వస్తున్నాయి.దాంతో అక్కడే ఫోకస్ చేస్తున్నారు ఈ బ్యూటీ. మరోవైపు శ్రీలీలకు రవితేజ సినిమాతో పాటు నితిన్, పవన్ కళ్యాణ్ సినిమాలు చేతిలో ఉన్నాయి. మరోవైపు పుష్ప 2లో స్పెషల్ సాంగ్ కూడా చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీలీల దూకుడు కాస్త తగ్గడంతో భాగ్య శ్రీ బోర్సే రేసులోకి వచ్చారు.మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా భాగ్య శ్రీ మాత్రం హిట్ అయ్యారు. ఆమె గ్లామర్‌కు రెస్పాన్స్ అదిరిపోయింది. నిజానికి ఈ సినిమా విడుదలకు ముందే మూడు నాలుగు సినిమాలు ఓకే చేసారు భాగ్యశ్రీ. అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి.ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి, విజయ్ దేవరకొండ సినిమాతో పాటు దుల్కర్ సల్మాన్‌తో నటిస్తున్నారు. దుల్కర్ సల్మాన్‌తో రానా నిర్మిస్తున్న కాంతాలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

# సుకుమార్, రామ్ చరణ్ సినిమాలో సాయి పల్లవి.?

టాలీవుడ్ అగ్ర దర్శకుడు సుకుమార్ పుష్ప 2 సినిమాతో ఫుల్ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. గత 5 ఏండ్లుగా ఈ ప్రాజెక్ట్‌తోనే ట్రావెల్ అవుతున్నాడు సుకుమార్. అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం కొన్ని రోజులు గ్యాప్ తీసుకోనున్నాడు సుకుమార్.అయితే పుష్ప 2 అనంతరం ఈ లెక్కల మాస్టార్ రామ్ చరణ్‌తో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆర్‌సీ17 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తి చేసుకున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమాలో హీరోయిన్‌కు సంబంధించి ఒక క్రేజీ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కథానాయికగా.. సాయి పల్లవిని తీసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే రామ్ చరణ్‌తో ఫస్ట్ జోడి కట్టబోతుంది సాయి పల్లవి. కాగా దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.






# పుష్ప 2 ది రూల్..

## అల్లు అర్జున్, శ్రీలీల కిస్సిక్ ఫుల్ సాంగ్ వచ్చేసింది

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ - సుకుమార్ కాంబోలో వస్తోన్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ . డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా ఉంది టీం. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం కిస్సిక్ లిరికల్ సాంగ్‌ను లాంచ్ చేశారు. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ పాటలో అల్లు అర్జున్, శ్రీలీల స్టైలిష్ ఊరమాస్ స్టెప్పులతో హోరెత్తిస్తున్నారు. కిస్సిక్ సాంగ్ సినిమాకే హైలెట్‌గా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. లీల, బన్నీ స్టైలిష్ కలర్‌ఫుల్ డ్యాన్స్‌తో థియేటర్లు దద్దరిల్లిపోవడం గ్యారంటీ అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. చంద్రబోస్ రాసిన ఈ పాటను పాడింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఫస్ట్ పార్ట్‌కు అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరోసారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' నుంచి థర్డ్ సింగిల్ అప్‌డేట్

ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఆచార్య సినిమా వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో వారి ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న గేమ్‌ఛేంజర్ పైనే ఉన్నాయి. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాను సంక్రాంతి? కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్.అయితే మూవీ నుంచి ఇప్పటికే టీజర్‌తో పాటు రెండు పాటలను విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా థర్డ్ సింగిల్ అప్‌డేట్‌ను వెల్లడించారు మేకర్స్. ఈ మూవీలోని థర్డ్ సింగిల్‌ను నవంబర్ 28న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ మూవీలో కన్నడ నటుడు జయరాయ్, సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613